ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్ : 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ సోమవారం 30-03-2026 సంపుటి : 1 సంచిక :282 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

# ప్రధాని పదవి పోతుందన్నారు..

## మోదీ చెప్పిన 'నోయిడా నమ్మకం' ఏంటీ?

ఉత్తర్‌ప్రదేశ్‌లో పర్యటించిన సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జెవర్‌లో నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ విపక్ష సమాజ్‌వాదీ పార్టీపై విమర్శలు చేశారు. ఆ పార్టీ నేతలు తమ మూఢనమ్మకాలు, పిరికితనంతో నోయిడాను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్నవారు నోయిడాలో పర్యటిస్తే అది వారికి అపశకునంగా మారుతుందనే నమ్మకం ఎంతోకాలంగా ప్రచారంలో ఉంది. దానిని ఉద్దేశించే మోదీ (ఇవీ వీశీఎఱ) మాట్లాడారు. "గతంలో ఉత్తర్‌ప్రదేశ్‌లో అధికారంలో ఉన్నవారు తమ పదవులను కోల్పోతామనే భయంతో ఈ నగరానికి రావడమే మానేశారు. సమాజ్‌వాదీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఓసారి నోయిడాకు వచ్చేందుకు ప్లాన్ చేసుకున్నాను.

- 1988: అప్పటి సీఎం వీర్ బహదూర్ సింగ్ నోయిడా వెళ్లిన కొద్ది రోజులకే పదవి కోల్పోయారు.
- వరుస ఘటనలు: ఆ తర్వాత ఎన్‌డీ తివారీ (1989), ములాయం సింగ్ యాదవ్ (1995), మాయావతి (1997), కల్యాణ్ సింగ్ (1999) వంటి వారు కూడా నోయిడా పర్యటనల తర్వాతే అధికారానికి దూరమయ్యారు.
- రాజ్‌నాథ్ సింగ్: నోయిడా-ఢిల్లీ ఫ్లైవేను నోయిడా నుంచి కాకుండా, భయంతో ఢిల్లీ వైపు నుంచే ప్రారంభించారు.
- అఖిలేష్ యాదవ్: ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రధాని హాజరైన సదస్సుకు కూడా నోయిడా వెళ్లకుండా గైర్హాజరయ్యారు. బాధితులను కలుసుకోవడానికి వారిని లక్నోకే పిలిపించుకున్నారు.

పేజి 2లో ▶



# డీఎంకే-కాంగ్రెస్ సీట్లు ఫిక్స్.

## స్టాలిన్ పోటీ ఎక్కడినుంచంటే..?



2లో..

- వీసీకే: 8 సీట్లు
- వామపక్ష పార్టీలు: చెరో 5 సీట్లు
- ఎండీఎంకే: 4 సీట్లు
- ఎంఎంకే, ఐయూఎంఎల్: చెరో 2 సీట్లు
- ఎంజేకే, ఎస్‌డీపీఐ: చెరో 1 సీటు
- ఎం.కె. స్టాలిన్ (ముఖ్యమంత్రి): కొలతూర్ నియోజకవర్గం.
- ఉదయనిధి స్టాలిన్ (డిప్యూటీ సీఎం): చెపాక్-ట్రిప్లికేన్ నియోజకవర్గం.

# బెంగాల్ టీఎంసీ ప్రభుత్వంపై అమిత్ షా 'ఛార్జ్‌షీట్'

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల వేళ.. టీఎంసీ (ఐీజ) ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ కేంద్రమంత్రి అమిత్ షా 'ఛార్జ్‌షీట్' విడుదల చేశారు. 15 ఏళ్ల టీఎంసీ దుష్పరిపాలన, బెంగాల్‌ను ఆ పార్టీ అవినీతిమయంగా ఎలా మార్చిందనే విషయాలను ఆ ఛార్జ్ షీట్‌లో పేర్కొన్నారు.



2లో..

# రాఘవ కన్‌స్ట్రక్షన్స్ పొంగులేటిదే.. రేవంత్‌రెడ్డివి పచ్చి అబద్ధాలు



రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీతో మంత్రి పొంగులేటికి సంబంధం లేదన్న సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు తప్పుబట్టారు. అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు చెప్పారని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి భార్య, కొడుకు, తమ్ముడు దూరపు బంధువులు ఎలా అవుతారని ప్రశ్నించారు. రాఘవ పేరు స్వయాన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తండ్రిపేరని, ఆ కంపెనీ ఆయనదేనని లోకమంతా తెలుసని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీని తప్పుదోవ పట్టించారని మండిపడ్డారు. కాంగ్రెస్ సర్కార్, డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతూ.. అక్రమాలపై ప్రశ్నిస్తే దొంకతిరుగుడు సమాధానాలు చెబుతోందని ఆక్షేపించారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అవినీతి, అక్రమాలపై ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# తెదేపా..తరతరాల తెలుగువారి ఆకాంక్షలకు ప్రతిరూపం

తెదేపా44 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యకర్తలకు ఆ పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు, ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. యుగపురుషుడు ఎన్టీఆర్ స్థాపించిన తెదేపా.. తరతరాల తెలుగు వారి ఆకాంక్షలకు ప్రతిరూపమని చంద్రబాబు పేర్కొన్నారు.

పేదవారికి కూడు, గూడు, గుడ్డ ఇవ్వాలనే ఆయన సిద్ధాంతాన్ని సదా పాటిస్తున్నామన్నారు. తెదేపా కార్యకర్తల పార్టీ అని అన్నారు. ఆవిర్భావ దినోత్సవం అంటే మన ఇంటి పండుగ అని.. ఈ సందర్భంగా ప్రతి కార్యకర్తకు పేరుపేరునా శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం, అభ్యున్నతి కోసం తెదేపా పుట్టిందని పార్టీ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ అన్నారు. సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లు అని నినదించిన ఎన్టీఆర్ స్ఫూర్తితో పేద ప్రజలకు అండగా నిలిచిందని తెలిపారు. తెదేపా ఆవిర్భావం తర్వాతే సమాజంలో అణగారిన, బడుగు, బలహీనవర్గాలకు రాజకీయంగా, సామాజికంగా గుర్తింపు వచ్చిందని గుర్తుచేశారు. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసిన పార్టీ తెదేపా అని పేర్కొన్నారు. ప్రపంచంలో తెలుగువారిని మొదటి స్థానంలో నిలపడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు.



# భవిష్యత్తులో ఇబ్బందులు రావొద్దనే..



వైకాపా ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో రాజధాని రైతులను ఇబ్బంది పెట్టిందని మంత్రులు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు లేకుండా ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత రాజధానిగా అమరావతి ఉండేలా చట్టబద్ధత కల్పించాలని కోరుతూ శాసనసభలో ప్రవేశపెట్టిన తీర్మానంపై చర్చలో పలువురు మంత్రులు మాట్లాడారు.

# అమరావతికి చట్టబద్ధత..

## అమిత్‌షాతో మాట్లాడిన వెంకయ్య నాయుడు

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాట్లాడారు. ఏపీ అసెంబ్లీ తీర్మానం చేసిన బిల్లును ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టి ఆమోదించాలని కోరారు. 2015 అక్టోబర్ 22న ప్రధాని మోదీ, అప్పటి పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న తన చేతులమీదుగా రాజధానికి శంకుస్థాపన జరిగిన విషయాన్ని వెంకయ్య గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం అందించిన సాయం గురించి ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు.



# మోదీ-ట్రంప్ ఫోన్‌కాల్ మధ్యలో మస్క్.. స్పందించిన కేంద్రం

పశ్చిమాసియా ఉద్రిక్తతలపై ఇటీవల ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య ఫోన్ సంభాషణ జరిగింది. ఈ ఫోన్‌కాల్‌లో ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కూడా జాయిన్ అయినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఆ కథనాలపై భారత ప్రభుత్వం తాజాగా స్పందిస్తూ వాటిని తోసిపుచ్చింది. "ఈ స్టోరీ మా దృష్టికి వచ్చింది.



# సీఈఓల సగటు వేతనం రూ.10.5 కోట్లు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో నాన్-ప్రమోటర్/ప్రొఫెషనల్ సీఈఓల సగటు వేతనం ఏడాది ప్రాతిపదికన 5% పెరిగి రూ.10.5 కోట్లకు చేరిందని డెలాయిట్ నివేదిక పేర్కొంది. కొవిడ్-19 తర్వాత సీఈఓల వేతనాల్లో నమోదైన అత్యంత నెమ్మదైన వృద్ధి ఇదేనని తెలిపింది. ప్రోత్సాహకాలు, స్టాక్ లింక్డ్ వేతనం, చీఫ్ డిజిటల్ ఆఫీసర్ వంటి ఉద్యోగాలకు ప్రాధాన్యత పెరగడం ఇందుకు కారణమని వివరించింది.



# సంపాదకీయం

## ఆధునిక రాజ్యం, అనాది నాగరికతల యుద్ధం

ఇబ్న్ ఖల్దూన్, ముకద్దిమా (14వ శతాబ్దం)

2026, ఫిబ్రవరి 28 ఉదయం.. అమెరికా, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్‌పై భారీ వైమానిక దాడులు చేశాయి. 12 గంటల్లో ఇరాన్‌లోని క్షిపణి కేంద్రాలు, అణుకేంద్రాలు, సైనిక స్థావరాలపై 900 సార్లు బాంబుల వర్షం కురిసింది. ఇరాన్ అత్యున్నత నాయకుడు అలీ ఖమేనీ కుటుంబంతో సహా ప్రాణాలు కోల్పోయారు. ఈ యుద్ధం రెండుమూడు రోజుల్లో ముగిసిపోతుందని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.

పాతిక రోజుల తర్వాత.. హోర్ముజ్ జలసంధి ఇంకా తెరుచుకోలేదు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రమాదం అంచున నిలబడింది. 1970లలో వచ్చిన రెండు చమురు సంక్షోభాల కంటే ప్రస్తుత పరిస్థితి దారుణంగా ఉందని అంతర్జాతీయ ఇంధన సంస్థ ప్రకటించింది. ఇరాన్ నౌకాదళం నాశనమైనా, నాయకులు హతమైనా, అణుకేంద్రాలపై మూడుసార్లు దాడులు జరిగినా.. ఆ దేశం ఇంకా పాలన సాగిస్తోంది, పోరాడుతోంది. ఇప్పటికీ అంతర్జాతీయ చర్చల్లో తన నిబంధనలనే విధిస్తోంది.

మార్చి 22న ట్రంప్-- '48 గంటల్లోగా హోర్ముజ్ జలసంధిని తెరవకపోతే, ఇరాన్‌లోని పవర్ ప్లాంట్లను నాశనం చేస్తాం' అని తన 'ట్రూత్ సోషల్' వేదికగా ఒక వార్నింగ్ ఇచ్చారు. దీనికి ఇరాన్-- 'పర్షియన్ గల్ఫ్ మొత్తం మందుపాతరలతో నింపేస్తామని, చమురు కేంద్రాలన్నింటినీ ధ్వంసం చేస్తామ'ని గట్టిగా బదులిచ్చింది. తను ఇచ్చిన గడువు ముగియడానికి మరో 12 గంటలు ఉందనగా.. అమెరికా, ఇరాన్ మధ్య 'చాలా మంచి, ఉపయోగకరమైన చర్చలు జరిగాయని', అందుకే దాడులను ఐదురోజులు వాయిదా వేస్తున్నానని ట్రంప్ ప్రకటించారు. ఒక మహాసామ్రాజ్యం క్షిపణులను ప్రయోగించింది. ఒక పురాతన నాగరికత ఆ దాష్టీకాన్ని తట్టుకొని నిలబడింది. ఇది ఏడువేల ఏళ్ల చరిత్ర వర్సెస్ రెండువందల ఏళ్ల అధికారం!

ఇరాన్ పీఠభూమిలో 7,000 ఏళ్ల నుంచే మానవ ఆవాసం ఉంది. క్రీస్తుపూర్వం 3200 నాటికే అక్కడ ఒక గొప్ప నాగరికత విలసిల్లింది. క్రీస్తుపూర్వం 6వ శతాబ్దంలో 'సైరస్ ది గ్రేట్' పాలనలో పర్షియన్ సామ్రాజ్యం ప్రపంచంలోనే అతిపెద్ద శక్తిగా ఎదిగింది. గ్రీస్, ఈజిప్ట్, టర్కీ, ఇరాక్ నుంచి మన పక్కనే ఉన్న పాకిస్థాన్ వరకు అది విస్తరించింది. క్రీస్తుపూర్వం 539లో, యుద్ధం లేకుండానే బాబిలోన్‌ను సైరస్ జయించారు. అక్కడి ప్రజలే కోట తలుపులు తెరిచి ఆయనకు స్వాగతం పలికారు. ఆ సమయంలో సైరస్ తన ఆజ్ఞను ఒక స్తూపంపై రాయించారు. ప్రస్తుతం బ్రిటిష్ మ్యూజియంలో ఉన్న ఆ స్తూపాన్ని, 1971లో ఐక్యరాజ్యసమితి ప్రపంచంలోనే మొదటి మానవ హక్కుల ప్రకటనగా గుర్తించింది. ఆ సైరస్ స్తూపం ప్రకారం.. ఆయన బానిసలందరికీ విముక్తిని, మతస్వేచ్ఛను, సమానత్వాన్ని ప్రసాదించారు. హీబ్రూ బైబిల్‌లో యూదుడు కాని వ్యక్తిని 'మెస్సయ్య' (దేవునిచే ఎన్నుకోబడినవాడు) అని పిలిచారంటే అది కేవలం సైరస్‌ను మాత్రమే.

సైరస్ చక్రవర్తి మానవ హక్కుల పత్రాన్ని ప్రకటించిన 2,315 ఏళ్ల తర్వాత (1776లో) పుట్టిన అమెరికా.. ఇప్పుడు అదే నాగరికతను గగనతలం నుంచి నామరూపాలు లేకుండా చేయాలని చూస్తోంది. సైరస్ పత్రం వెలువడిన 2,487 ఏళ్ల తర్వాత (1948లో) ఏర్పడిన ఇజ్రాయెల్.. తన భద్రత పేరుతో ఆ నాగరికతను లొంగ దీసుకోవాలని ప్రయత్నిస్తోంది. పాతికరోజుల పాటు సాగిన ఈ వైమానిక దాడులు ఇరాన్ సుదీర్ఘచరిత్రలో ఒక చేదు అధ్యాయం మాత్రమే. కానీ, అమెరికాకు మాత్రం ఇలాంటి యుద్ధం ఊహకందని విషయం.

క్రీస్తుపూర్వం 330లో అలెగ్జాండర్ 'పెర్సెపోలిస్' నగరాన్ని తగులబెట్టాడు. 13వ శతాబ్దంలో మంగోలులు ఇరాన్ నగరాలపై విరుచుకుపడి, కొన్ని ప్రాంతాల్లో ముప్పావు వంతు జనాభాను ఊచకోత కోశారు. ఇక 1953లో బ్రిటన్ కుట్ర పన్ని, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రధాని మొహమ్మద్ మొసాద్దెగ్‌ను గద్దె దించింది. 1980లో అమెరికా అందించిన ఆయుధాలతో ఇరాక్.. ఇరాన్‌పై ఎనిమిదేళ్ల పాటు సాగించిన యుద్ధంలో లక్షలాది మంది ఇరానీయులు బలయ్యారు. అయినా సరే, ఇరాన్ ఇంకా ఉంది. పర్షియా ఎప్పుడూ ఇక్కడే ఉంది.

ఇప్పుడు బాంబుల దాడికి గురవుతున్నది అవిసెన్నా (ఇబ్న్ సీనా) వంటి మహనీయుల నాగరికత. ఆయన రాసిన 'కానన్ ఆఫ్ మెడిసిన్' గ్రంథం ఆరు శతాబ్దాల పాటు యూరప్ విశ్వవిద్యాలయాల్లో ప్రధాన వైద్య పాఠ్యపుస్తకంగా ఉండేది. ఇది అల్--బిరూని నాగరికత. ఆయన వెయ్యేళ్ల క్రితమే భూమి చుట్టుకొలతను కేవలం ఒక శాతం తేడాతో కచ్చితంగా లెక్కించారు. యూరప్‌లో పుస్తకాలు తగులబెడుతున్న కాలంలోనే, బీజగణితంలో క్యూబిక్ ఈక్వేషన్స్‌కు పరిష్కారాలు చూపిన ఖయ్యామ్ నాగరికత ఇది. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ఇష్టపడే హాఫీజ్, రూమీల కవిత్వం పుట్టిన గడ్డ ఇది. టెహ్రాన్‌పై బాంబులు పడుతున్నాయంటే, ఆ గొప్ప వారసత్వాన్ని మోస్తున్న నగరంపై పడుతున్నాయని అర్థం. అటువంటి లోతైన వారసత్వం వైమానిక దాడులతో అంతమైపోదు. ఇలాంటి దాడులు ఆ పాత పౌరుషాన్ని మరింతగా తట్టి లేపుతాయి.

ఫిబ్రవరి 28, 2026న మొదటి 'టోమాహాక్' క్షిపణి ప్రయోగించడానికి ముందే, ఇరాన్ దాదాపు అర్ధ శతాబ్దకాలంగా మనుగడకోసం పోరాడుతూనే ఉంది. అమెరికా మొదటిసారిగా 1979 నవంబర్‌లో ఇరాన్‌పై ఆంక్షలు విధించింది. అమెరికా అధ్యక్షులు మారారు తప్ప ఇరాన్‌పై ఆంక్షలు ఎప్పుడూ తొలగలేదు, పైగా పెరుగుతూనే వచ్చాయి. అవి ఇరాన్‌ను మరింతగా రాటుదేల్చాయి. ఇరాన్ విడిభాగాలను దిగుమతి చేసుకోలేకపోయింది కాబట్టి, వాటిని సొంతంగా తయారు చేయడం నేర్చుకుంది. పాశ్చాత్య సాంకేతికత దొరకలేదు కాబట్టి, దాన్ని 'రివర్స్--ఇంజనీరింగ్' చేసింది. అత్యాధునిక ఆయుధాలను కొనలేకపోయింది కాబట్టి, తక్కువ ఖర్చుతో, భారీ స్థాయిలో వినూత్న ఆయుధాలను అభివృద్ధి చేసింది. అమెరికా విధించిన కఠినమైన ఆంక్షల నుంచే 'షాహెద్--136' సూసైడ్ డ్రోన్ పుట్టింది. ఒంటరిని చేసిన పరిస్థితుల్లో, అవసరం నేర్పిన తెలివితేటలకు ఈ డ్రోన్ ఒక నిదర్శనం.ఇరాన్‌ను ఆర్థికంగా దెబ్బతీసి, సైనికపరంగా బలహీనపరచాలని అమెరికా యాభై ఏళ్ల పాటు ప్రయత్నించింది. కానీ, ఫలితం మరోలా వచ్చింది. అమెరికా వద్ద ఉన్న 'ఇంటర్సెప్టర్' (క్షిపణి నిరోధక) నిల్వలను ఖాళీ చేసే స్థాయి ఆయుధాన్ని ఇరాన్ తయారు చేసుకుంది. ఆ నిల్వలను తిరిగి నింపే వేగం భూమి మీద ఏ ఫ్యాక్టరీకి కూడా లేదు. అమెరికాకు చెందిన పేట్రియాట్ ఇంటర్‌సెప్టర్ క్షిపణి ఖరీదు సుమారు 4 మిలియన్ డాలర్లు. ఇరాన్‌కు షాహెద్--136 డ్రోన్ తయారీ ఖరీదు 30 వేల డాలర్లు మాత్రమే. లాక్‌హీడ్ మార్టిన్ సంస్థ ఏడాదికి సుమారు 600 పేట్రియాట్ ఇంటర్‌సెప్టర్లను మాత్రమే తయారు చేయగలదు. కానీ ఇరాన్ ఈ యుద్ధం మొదలైన మొదటి వారంలోనే 2,000 కంటే ఎక్కువ డ్రోన్లను ప్రయోగించింది. 2025లో ఇరాన్ మొత్తం రక్షణ బడ్జెట్ సుమారు 23 బిలియన్ డాలర్లు. ఇది అమెరికా రక్షణ బడ్జెట్ 900 బిలియన్ డాలర్లలో కేవలం 2.5 శాతం!హోర్ముజ్ జలసంధి అత్యంత ఇరుకైన చోట 33 కిలోమీటర్ల వెడల్పు మాత్రమే ఉంటుంది. కానీ, దీని ద్వారా ప్రతిరోజూ సుమారు 2.1 కోట్ల బ్యారెల్ల ముడి చమురు, ద్రవీకృత సహజ వాయువు (ఎల్‌ఎన్‌జీ) రవాణా అవుతాయి. ప్రపంచవ్యాప్తంగా జరిగే ఎల్‌ఎన్‌జీ వ్యాపారంలో నాలుగోవంతు ఇక్కడి నుంచే వెళ్తుంది. ఇప్పుడు ఇరాన్ దీనిని మూసివేసింది. '1970లలో వచ్చిన రెండు చమురు సంక్షోభాలు, ఇటీవలి ఉక్రెయిన్ యుద్ధం వల్ల కలిగిన నష్టాలను కలిపినా.. ప్రస్తుత సంక్షోభం అంతకంటే దారుణంగా ఉంది' అన్నారు అంతర్జాతీయ ఇంధన సంస్థ డైరెక్టర్. ఫిబ్రవరి 28 నుంచి ఇప్పటివరకు తొమ్మిది దేశాల్లోని కనీసం 45 ఇంధన కేంద్రాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఇక, గల్ఫ్ దేశాలన్నీ ఉప్పునీటిని మంచి నీరుగా మార్చే (డీశాలినేషన్) వ్యవస్థలమీద ఆధారపడే జీవిస్తున్నాయి. గల్ఫ్ దేశాలకు అందే తాగు నీటిలో 90శాతం కేవలం 56 భారీ ప్లాంట్ల నుంచే వస్తున్నది. మార్చి 7న, బహ్రెయిన్‌లోని ఒక ప్లాంట్‌పై డ్రోన్ దాడి జరిగింది. గల్ఫ్ నీటి మౌలిక సదుపాయాలపై జరిగిన మొదటి దాడి ఇదే. దీనిపై ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాఘ్చీ ఇలా అన్నారు: 'ఇరాన్ మౌలిక సదుపాయాలపై దాడి చేయడం చాలా ప్రమాదకరమైన చర్య, దీని పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. ఈ పద్ధతిని మొదలుపెట్టింది అమెరికాయే, ఇరాన్ కాదు.' డీశాలినేషన్ ప్లాంట్లపై దాడులు చేయడం ఇరాన్ సైనిక విధానంలో భాగమైనపక్షంలో అది కచ్చితంగా ఆందోళనకరమైన విషయం, ఎందుకంటే గల్ఫ్ దేశాల వద్ద కేవలం కొన్ని వారాలకు సరిపడా నీటి నిల్వలు మాత్రమే ఉన్నాయి.

ఇరవైఐదు రోజుల తర్వాత కూడా ఇరాన్ ప్రభుత్వం నడుస్తోంది. పాలన సాగిస్తూనే ఉంది. ఒక నాయకుడిని చంపగానే ముక్కలయ్యే పేకమేడ కాదు అది. ఇదొక మాట్రిక్స్. ఎటునుంచైనా తట్టుకోగలిగే ఒక పటిష్ఠ వ్యవస్థ. పాత నాయకుల కంటే అమెరికాపై ఇంకా ఎక్కువ కసి, ద్వేషం ఉన్న రెండోతరం నాయకులు వేదికపైకి వస్తున్నారు. అమెరికాను దెబ్బకొట్టడం కోసం ఎంతటి నష్టానికైనా సిద్ధపడే ప్రమాదకరమైన నాయకత్వం ఇది. ఒక దేశం యొక్క సైనికశక్తి, ఆర్థిక బలాన్ని పాశ్చాత్య దేశాలు అంచనా

## చిన్నారులకు పౌష్టికాహారం

# తొలిముద్ద

మొదటిపేజీ తరువాయి

గతంలో దేశంలో నిరక్షరాస్యతను తగ్గించేందుకు, వ్యవసాయ అభివృద్ధికి తొలి ప్రధాని నెహ్రూ ఎడ్యుకేషన్, ఇరిగేషన్‌కు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. దేశంలో ప్రస్తుతం ఆహార భద్రతఉంది.. కానీ పౌష్టికాహారం అందడం లేదు. అందుకే ప్రభుత్వం బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుంచే తల్లికి పౌష్టిక ఆహారం అందిస్తోంది. అందుకే తాజాగా బ్రేక్ ఫాస్ట్ స్కీంను కూడా ప్రారభించాము. ప్రభుత్వం ఎంత మంచి ప్రణాళికలు చేసినా.. అమలు చేయాల్సింది అంగన్వాడీ టీచర్లు మాత్రమే. అందుకే ఈ ప్రభుత్వం మీపై గురుతర బాధ్యత పెట్టిందని రేవంత్ రెడ్డి అన్నారు. సందర్భంగా అంగన్‌వాడీ సిబ్బందికి మొబైల్ ఫోన్లు సీఎం రేవంత్ రెడ్డి పంపిణీ చేశారు. అంగన్వాడీ భవనాలు నిర్మించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఏ మాత్రం ఆర్థిక వెసులుబాటు కలిగినా ముందుగా మీ సమస్యలనే పరిష్కరిస్తామని అంగన్వాడీలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం, చైల్డ్ వెల్ఫేర్ కమిషన్ చైర్మన్ సీతా దయాకర్‌రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## హరీశ్‌రావు తమ్ముడు ఇసుక

# మాఫియా నడిపారు:

మొదటిపేజీ తరువాయి

ఇసుక మాఫియా, అక్రమాలకు పాల్పడింది బీఆర్ఎస్ నేతలు, వారి బంధువులే. వద్దిరాజు రవిచంద్ర వంటివారిని బెదిరించి దారిలోకి తెచ్చుకున్నారు. స్వయంగా హరీశ్‌రావు తమ్ముడు మహేశ్వర్‌రావు ఇసుక మాఫియా నడిపారు. అతడి అక్రమాల వల్లే కేటీఆర్ మైనింగ్ శాఖను తీసుకున్నారు" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

### మెట్రో విస్తరణకు అసెంబ్లీ తీర్మానం

ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మెట్రోను విస్తరించాలని తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేసింది. ఫేజ్-2ఏ కింద 76.4. కి.మీ, ఫేజ్-2బీ కింద 86.1 కి.మీ విస్తరించాలని తీర్మానించింది. మెట్రో విస్తరణలో ఉన్న అవరోధాలను ప్రభుత్వం సభ ముందుంచింది. సాంకేతిక, చట్టపరమైన నిర్వహణ సమస్యలపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపింది. అంతేకాకుండా మెట్రో రైలు ఫేజ్-1 స్వాధీనం చేసుకునే నిర్ణయానికి సభ ఆమోదం తెలిపింది.

# రాఘువ కన్‌స్ట్రక్షన్స్ పొంగులేటిదే..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీతో మంత్రి పొంగులేటికి సంబంధం లేదన్న సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు తప్పుబట్టారు. అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు చెప్పారని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి భార్య, కొడుకు, తమ్ముడు దూరపు బంధువులు ఎలా అవుతారని ప్రశ్నించారు. రాఘవ పేరు స్వయాన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తండ్రిపేరని, ఆ కంపెనీ ఆయనదేనని లోకమంతా తెలుసని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీని తప్పుదోవ పట్టించారని మండిపడ్డారు. కాంగ్రెస్ సర్కార్, డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతూ.. అక్రమాలపై ప్రశ్నిస్తే డొంకతిరుగుడు సమాధానాలు చెబుతోందని ఆక్షేపించారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అవినీతి, అక్రమాలపై ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## ఇళ్లు, భూములు లాక్కుంటే చూస్తూ కూర్చోవాలా?: సబితా ఇంద్రారెడ్డి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ప్రజలకు నష్టం జరిగితే.. ఆరు నూరైనా అడ్డుకొని తీరుతామని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మమ్మల్ని సామాజిక బహిష్కరణ చేస్తారని సీఎం అంటున్నారని, ఆయన మాటలకు భయపడేది లేదని చెప్పారు. రెండేళ్లు ఆగితే ప్రజలే కాంగ్రెస్‌ను బహిష్కరిస్తారని విమర్శించారు.

"మూసీ ప్రక్షాళన పేరుతో 10 వేల ఇళ్లను కూల్చే ప్రయత్నం చేస్తున్నారు. మూడు వేల ఎకరాలు తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు. మేం మూసీకి వ్యతిరేకం కాదు.. ప్రభుత్వం దోపిడీకి వ్యతిరేకం. ఇళ్లు, భూములు లాక్కుంటుంటే మేం చూస్తూ కూర్చోవాలా? ప్రజల కోసం కోర్టులకే కాదు.. ఎంత దూరమైనా వెళ్తాం" అని సబితా ఇంద్రారెడ్డి అన్నారు.

## తెలంగాణ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు క్రీడా పోటీలు ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, సలహాదారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఎమ్మెల్యేలతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ఫుట్‌బాల్ ఆడారు. లెమన్ అండ్ స్పూన్ పోటీలో మంత్రి కొండా సురేఖ మొదటి బహుమతి గెలుచుకోగా.. ఎమ్మెల్యేలు యశస్విని రెడ్డి, రాగమయి రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. క్రీడా పోటీల ప్రారంభం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. నిత్యం రాజకీయాల్లో మునిగి తేలుతూ, నిరంతరం సమస్యల పరిష్కారం కోసం విరామం లేకుండా పని చేసేవారికి ఇది అద్భుత అవకాశం అన్నారు. ఇక్కడ అద్భుతంగా ఆడలేకపోవచ్చు గానీ, క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించేందుకు ఎల్బీ స్టేడియం వేదిక అవుతుందన్నారు." ఈ మైదానంలో శిక్షణ పొందిన వారు మంత్రివర్గంలో ఉన్నారు. క్రికెట్‌లో దేశానికి వన్నె తెచ్చిన అజారుద్దీన్ మంత్రివర్గ సభ్యుడిగా ఉన్నారు. రంజీ క్రికెట్ ఆడిన వాకిటి శ్రీహరి క్రీడా శాఖ మంత్రిగా ఉన్నారు. ఒకప్పుడు క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఉండేది. కానీ, తెలంగాణ ఏర్పడిన తర్వాత క్రీడా స్ఫూర్తి కరవైంది. అందుకే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చాం. మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలని సీఎం కప్ పోటీలను నిర్వహించాం. క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోంది. చదువుతోపాటు క్రీడల్లో ఆసక్తి పెంచుకోవాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేస్తున్నా. క్రీడా స్ఫూర్తిని నింపేందుకే ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సీని హైదరాబాద్ తీసుకొచ్చాం. దీనిపై ప్రతిపక్ష నాయకులు వివాదం సృష్టించే ప్రయత్నం చేశారు. మెస్సీ ఇక్కడికి వస్తే.. హైదరాబాద్ ఖ్యాతి ప్రపంచానికి తెలిసింది. ఎల్బీ స్టేడియం రాజకీయ కార్యకలాపాలకే పరిమితమైంది. దీనిని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. గచ్చిబౌలి స్టేడియంను ప్రపంచ క్రీడా పోటీలు నిర్వహించేలా అభివృద్ధి చేయబోతున్నాం. బేగంపేట హాకీ క్రీడా మైదానాన్ని ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది. ఫుట్‌బాల్‌లో గతంలో దేశానికి మెడల్స్ తెచ్చిన వారిలో నలుగురు మన ప్రాంతానికి చెందినవారున్నారు. మళ్లీ ఆ స్థాయి క్రీడాకారులను తయారు చేయాలని సంకల్పించాం" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## నియోజకవర్గాల పునర్విభజనతో ఒత్తిడిలో రేవంత్‌రెడ్డి: బండి సంజయ్

మొదటిపేజీ తరువాయి



శనివారం కరీంనగర్‌లో తన నివాసంపై ఏర్పాటు చేసిన సోలార్ ప్యానల్స్‌ను టీజీ-రెడ్కో అధికారులు, డిస్ట్రిబ్యూటర్లతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు. విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. "సీఎం భాషను చూసి తెలంగాణ సమాజం అసహ్యించుకుంటోంది. నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాదికి జరిగే నష్టం ఏమిటో సీఎం ఇప్పటికీ చెప్పలేదు. ఏ ప్రాంతానికీ అన్యాయం జరగదు. అన్ని రాష్ట్రాలకు 50 శాతం పెంచుతున్నపుడు దక్షిణాదికి అన్యాయం ఎలా జరుగుతుంది? ఆరు గ్యారంటీలను అమలు చేయలేక ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఈ డ్రామాలాడుతున్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజకీయ పార్టీ పెట్టుకోవచ్చు. కవిత పార్టీ పెట్టడాన్ని స్వాగతిస్తున్నా. కాళేశ్వరం డిజైన్ లోపానికి ప్రధాన కారకుడు కేసీఆర్. ఇంజినీరు అవతారమెత్తి డిజైన్లు తయారు చేశారు. రేవంత్ ప్రభుత్వం డిజైన్ కారకులను, అవినీతి పరులను అరెస్ట్ చేయడంలేదు. కేసీఆర్‌తో రేవంత్‌రెడ్డి కుమ్మక్కయ్యారు" అని సంజయ్ ఆక్షేపించారు.

# తహసీల్దార్ సార్..

## ఈ రూల్స్ ఫాలో అవుతున్నారా?

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ : తరతరాలుగా సమాజంలో అణచివేతకు గురైన వారి అభ్యున్నతి కోసం రాజ్యాంగం రిజర్వేషన్లను కల్పించింది. అయితే కొందరు ఎలాంటి అర్హత లేకపోయినా వక్రమార్గాల ద్వారా ధ్రువీకరణ పత్రాలను పొంది రిజర్వేషన్ల ఫలాలను పొందుతున్నారు. ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు 1994లో గౌరవనీయ సుప్రీంకోర్టు ఒక చారిత్రాత్మకమైన తీర్పును వెలువరించింది. ఈ కేసునే కుమారి మాధురి పాటిల్ వర్సస్ అడిషనల్ కమిషనర్ కేసుగా వ్యవహరిస్తారు.

అసలేంటీ కేసు..

మహారాష్ట్రకు చెందిన సుచిత్ర, మాధురీ పాటిల్ 'మహదేవ్ కొలి' ఆదివాసీ వర్గమని పేర్కొని ఎంబీబీఎస్‌లో చేరారు. అయితే వీరి నాన్న కులం 'హిందు కొలి' అంటే బీసీ వర్గానికి చెందినది. దీనిపై విచారణ జరిపిన బాంబే రెవిన్యూవర్గాలు వారి కులధ్రువీకరణ పత్రాలను రద్దుచేశాయి. దీనిపై వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన న్యాయస్థానం వారి పిటిషన్‌ను కొట్టివేసింది. భవిష్యత్తులో ఎస్సీ, ఎస్టీ వర్గాలు కులధ్రువీకరణ పత్రాలు పొందాలంటే ప్రభుత్వవర్గాలు పలు నిబంధనలు పాటించాలని మార్గదర్శకాలను రూపొందించింది.

### మార్గదర్శకాలివే..

ప్రతి జిల్లాలో సీనియర్ అధికారులతో స్క్రూటిని కమిటిని నియమించాలి.

కులధ్రువీకరణ పత్రాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు వచ్చిన అనంతరం ఈ కమిటీ విచారించి అసలు వారు ఆ కులానికి చెందిన వారా లేదా అన్నది నిర్ణయిస్తుంది. వీరి నిర్ణయంపై అభ్యంతరాలుంటే హైకోర్టులో అప్పీల్ చేసుకోవచ్చు..

ప్రతి ప్రభుత్వశాఖ విజిలెన్స్ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలి. వీటికి సీనియర్ పోలీసు అధికారి నేతృత్వం వహించాలి.

రిజర్వేషన్ల ద్వారా ఉద్యోగం పొందిన వ్యక్తుల పూర్వీకుల సమాచారాన్ని తెలుసుకోవాలి.

వారి ఆచార వ్యవహారాలను సమగ్రంగా విచారించాలి. తద్వారా వారు ఏ మతాన్ని ఆచరిస్తున్నారో తెలుస్తుంది.

ఉద్యోగాల్లో చేరే ముందు కనీసం ఆరునెలల ముందే అభ్యర్థి నిజమైన రిజర్వేషన్ వర్గానికి చెందినట్టుగా ప్రభుత్వ వర్గాలు నిర్ధరించాలి.

ఉద్యోగంలో చేరి ఎన్ని సంవత్సరాలు సర్వీసు పూర్తిచేసినా దొంగ సర్టిఫికేట్ అని తేలితే ఉద్యోగం నుంచి డిస్మిస్ చేయాలి.

ఫోర్జరీ పత్రాల ద్వారా కులధ్రువీకరణ పత్రం పొందితే ఐపీసీ (ఇప్పటి బీఎన్ఎస్) ప్రకారం క్రిమినల్ కేసులు బుక్ చేయాలి.

అయితే ఆరోపణలు ఎదుర్కొన్నవారికి కూడా వారి వాదన తెలిపేందుకు తగిన సమయం ఇవ్వాలని ఇటీవల సుప్రీంకోర్టు తాజా తీర్పులో వెల్లడించింది.

ఇంకా పలు అంశాలను సుప్రీంకోర్టు తన తీర్పులో పేర్కొనింది.

క్షేత్రస్థాయిలో ఎలా ఉంది?

రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ మార్గదర్శకాలపై రెవెన్యూశాఖకు పెద్దగా అవగాహన లేదు. ఎలాంటి విచారణ లేకుండానే దరఖాస్తు చేసిన వెంటనే కులధ్రువీకరణ పత్రాలను జారీచేస్తుంటారు. కేవలం విద్యార్థి టీసీలను చూసి ఇచ్చేస్తున్నారు. విద్యార్థి తండ్రి ధ్రువీకరణ పత్రం సమర్పిస్తేనే ఇవ్వాలన్న నిబంధన ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. పాఠశాల బదిలీ పత్రంలో ఎస్సీ లేదా ఎస్టీ కులం ఉన్నంత మాత్రాన కులధ్రువీకరణ పత్రం పొందేందుకు అర్హతా పత్రం కాదు. విద్యార్థి తండ్రి సర్టిఫికేట్‌ను క్షుణ్ణంగా పరిశీలించి ఇవ్వాలన్న నిబంధనలు ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇలా అక్రమమార్గాల్లో ధ్రువీకరణ పత్రాలు పొందినవారు ప్రభుత్వ ఉద్యోగాల్లో వేలాదిగా కొనసాగుతున్నా వారిపై ఫిర్యాదులు వస్తున్నా ప్రభుత్వ వర్గాలు కనీసం విచారణ జరపడం లేదన్న విమర్శలు ఉన్నాయి. 2017లో మరో కేసులో అక్రమ పద్ధతుల్లో సర్టిఫికేట్లు పొందినవారు ప్రభుత్వ ఉద్యోగాలు పొందితే డిస్మిస్ చేయడంతో పాటు అప్పటివరకు పొందిన వేతనాలను రికవరీ చేయాలని, విద్యాసంస్థల్లో రాయితీలు పొంది ఉంటే ఆ విద్యార్హతలను సైతం కోల్పోతారని సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది.

# లోక్ భవన్, సచివాలయంలో ఎర్త్ అవర్




హైదరాబాద్: పర్యావరణ పరిరక్షణ, భూతాపం పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏటా నిర్వహించే ఎర్త్ అవర్ కార్యక్రమంలో లోక్ భవన్ భాగస్వామ్యం అయ్యింది. ప్రధాన భవనం, సిబ్బంది నివాస సముదాయం, అధికారుల క్వార్టర్స్, పరిపాలనా భవనాల్లో శనివారం రాత్రి 8:30 గంటల నుంచి 9:30 వరకు గంటపాటు విద్యుత్ దీపాలను నిలిపివేశారు. ఈ ఏడాది ఎర్త్ అవర్ థీమ్... 'గివ్ ఎన్ అవర్ ఫర్ ఎర్త్' కు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. లోక్ భవన్‌తో పాటు సచివాలయం కూడా ఈ కార్యక్రమంలో భాగమై మద్దతుగా నిలిచింది.

# ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం





**– టిడిపి కుక్కునూరు మండల అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు(నాగు), మండల ఉపాధ్యక్షులు మధుర వెంకటరమణ ఆధ్వర్యంలో బెస్త గూడెంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ.**

**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్**

ఏలూరు జిల్లా, కుక్కునూరు మండలంలో టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఒక ఉత్సవంలా నిర్వహించారు. వందలసంఖ్యలో టిడిపి,కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు. బెస్తగూడెంలో దివంగత ముఖ్యమంత్రి, టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. విగ్రహావిష్కరణ సందర్భంగా "జై ఎన్టీఆర్,జైజై తెలుగుదేశం,జై చంద్రబాబు,జైజై లోకేష్ బాబు"అంటూ దిక్కులు పిక్కటిల్లేలా కార్యకర్తలు నినాదాలు చేశారు.

**ప్రాణమున్నంతవరకు టిడిపి తోనే :ములిశెట్టి నాగు.**

టిడిపి ఆవిర్భావంనుంచి నందమూరి తారక రామారావు వెంట ఉన్నానని,ఆ తర్వాత చంద్రన్న వెంట ఉంటున్నానని, పార్టీ కష్టకాలంలోనూ ప్రతీ కార్యకర్త నా కుటుంబానికి చెందిన వాడిగా కాపాడుకున్నానని,ప్రస్తుతం లోకేష్ బాబు అడుగుజాడల్లో నడుస్తున్నానని చివరి రక్తపు బొట్టు టిడిపి కోసమే ధారపోస్తానని,ప్రాణమున్నంతవరకు తెలుగుదేశం జెండా వీడనని ములిశెట్టి నాగు ప్రమాణం చేశారు.

**ఎన్టీఆర్ నేర్పిన క్రమశిక్షణనే పాటిస్తున్నాం : సీనియర్ నేత కోటగిరి సత్యనారాయణ**

44ఏళ్లుగా ఎన్టీఆర్ నేర్పిన క్రమశిక్షణ వల్లే టిడిపిలో ఉన్నామని,ఆ మహానుభావుడి అడుగుజాడల్లో నడుస్తూ,ఎన్ని ఒడుదుడుకులు వచ్చినా, ప్రభుత్వంలో ఉన్నా,ప్రతిపక్షంలో ఉన్నా, చంద్రబాబు నేర్పిన ఓపిక, లోకేష్ బాబు నేర్పిన ధైర్యం, ఉత్సాహంతోనే పార్టీలో ముందుకు నడుస్తున్నామని టిడిపి సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ తెలిపారు.

**అందరికీ అన్నదాన కార్యక్రమం: ఉపసర్పంచ్ పిచ్చుక రాజు.**

టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కుక్కునూరు లోని ములిశెట్టి నాగు ఇంటివద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదానకార్యక్రమానికి భారీ సంఖ్యలో హాజరైన నాయకులు,కార్యకర్తలకు ఎలాంటి లోటు లేకుండా కుక్కునూరు ఉపసర్పంచ్ పిచ్చుక రాజు,యూత్ నాయకులు నరేశ్ కుమార్ చూసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మాచర్ల గంగరాజు, మాజీ వైస్ ఎంపిపి బొల్లు కృష్ణార్జునరావు,మాజీ సర్పంచ్ మడకం సుజాత, బిజెపి ధార్మిక శాఖ జిల్లా కో కన్వీనర్ వాడపల్లి లక్షణాచార్యులు, మణికంఠ,దాచారం సర్పంచ్ రామకృష్ణ,జనసేన మండల అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్,నరుకుళ్ల సత్యనారాయణ,మడకం నాగేశ్వరరావు,సీనియర్ నాయకులు సరిహద్దు సత్యనారాయణ, శీలం లక్ష్మయ్య,కరేటి అప్పారావు,పులి శ్రీనివాసరావు,చుంచు సత్యనారాయణ,కుచ్చర్లపాటి రమణరాజు,నరేంద్ర రాజు, ఓలేటి వెంకటేశ్వరరావు,వాసు,రాంబాబు బాపిరాజు,మాచర్ల రమణయ్య,ధూల్ పేట శ్రీను,మేడి పల్లి వీరబాబు, శేఖర్, రాంబాబు, బాలాజీ,నిమ్మల ప్రసాద్ ,నాయకురాలు గరటం వెంకటరమణ, రమాదేవి,పెంకె పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# "సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు"తో 44 ఏళ్ల టీడీపీ సేవా ప్రస్థానం

**శ్రీకాళహస్తి,మర్చి 29,గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, స్థానిక శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సూచనలతో శ్రీకాళహస్తి పట్టణంలోని 19వ వార్డులో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. "సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు" అనే నినాదంతో స్థాపించబడిన తెలుగుదేశం పార్టీ 44 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పట్టణ అధ్యక్షుడు విజయకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి సభ్యులు జి. గోపీనాథ్, కో-క్లస్టర్ ఇంచార్జ్ జి. హెచ్. కృష్ణ, వార్డు అధ్యక్షుడు మధు, వెంకట్రామా నాయుడు, భాస్కర్ నాయుడు, హేమంత్ కుమార్, రమణయ్య నాయుడు, గోపి నాయుడు, కార్తీక్, కుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ అభివృద్ధి, ప్రజాసేవలో టీడీపీ పాత్రను నాయకులు గుర్తుచేసుకున్నారు.

# టిడిపి సీనియర్లకు ఘన సన్మానం

**– రాష్ట్ర విద్యా,ఐటీ శాఖ మంత్రి లోకేష్ బాబు సూచనల మేరకు...**



44ఏళ్లుగా తెలుగు దేశం పార్టీని అంటిపెట్టుకుని, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు నుంచి ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు వరకు ఎన్నో కష్టనష్టాల కోర్చి పార్టీ లో కొనసాగుతున్న సీనియర్ నాయకులకు ఆదివారం కుక్కునూరులో ఘన సన్మానం జరిగింది. మండల అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు(నాగు), సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ, ఉపసర్పంచ్ పిచ్చుక రాజు, సరిహద్దు సత్యనారాయణ,శీలం లక్ష్మయ్య,చుంచు సత్యనారాయణ, పులి శ్రీనివాసరావు, కరేటి అప్పారావు,గంజి రాంబాబు,నాయకురాలు మాజీ ఎంపిటిసి పెంకె పుష్ప,మాజీ సర్పంచ్ మడకం సుజాత, వార్డు సభ్యులు గరటం వెంకటరమణ లకు పుష్ప గుచ్ఛాలను అందజేసి,శాలువాలను కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు పులి శ్రీను, సత్యనారాయణ, అప్పారావు,రాజు మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికార పార్టీ నాయకులు కష్టాలు పెట్టినా, ప్రలోభాలకు గురి చేసినా లొంగకుండా టిడిపి నేత అంటిపెట్టుకుని ఉన్నందుకు ఎంతో గర్వంగా ఉందని, మంత్రి లోకేష్ సూచనల మేరకు చేసిన ఈ సన్మానం మాకు 40ఏళ్లుగా పడిన కష్టాలను మురిపించింది,ఎంతో ఉత్సాహంగా మిగతా జీవితం అంతా పార్టీ సేవకే అంకితం అవుతామని, ఇప్పుడు పార్టీ లో ఎదుగుతున్న తెలుగు యువతకు ఆదర్శమవుతుందని పిలుపునిచ్చారు. ఈ సన్మానం కార్యక్రమంలో నాయకులు సొసైటీ మాజీ అధ్యక్షులు రావు కృష్ణార్జునరావు,పూట్కూరి రాజారావు,గడ్డికొప్పుల సీతయ్య,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర 23వ మహాసభల "లోగో " ఆవిష్కరణ

**– ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.**
**– జూన్ 3న ఏలూరులో వేలాది మందితో రైతు ప్రదర్శన, బహిరంగ సభ.**
**– మూడు రోజులు పాటు 500 మంది ప్రతినిధులతో మహాసభ.**
**– రెండు నెలలపాటు రాష్ట్ర మహాసభలు సందర్భంగా సదస్సులు, సెమినార్లు,ప్రచార కార్యక్రమాలు.**




**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్**

జూన్ 3, 4, 5 తేదీలలో ఏలూరులో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభల "లోగో " ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆదివారం పవర్ పేటలోని అన్నే భవనంలో నిర్వహించారు. రైతు సంఘం రాష్ట్ర మహాసభ "లోగో"ను వ్యవసాయ శాఖ రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ జి.ప్రసాదరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభలను అందరూ సహకరించి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతాంగ సమస్యల పరిష్కార వేదికగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కృషి చేస్తోందని వివరించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ. రవి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ మాట్లాడుతూ నేడు రైతుల వ్యవసాయం సంక్షోభంలో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు అందడం లేదని ఫలితంగా అన్నదాతలు నష్టపోతున్నారని చెప్పారు. దేశంలో రైతాంగ ఆత్మహత్యలు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు రక్షణ, వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పనిచేస్తుందని చెప్పారు. వరి, మొక్కజొన్న, ఆక్వా, పామాయిల్, కోకో,కొబ్బరి, మిర్చి, కూరగాయలు తదితర ఉద్యాన, వాణిజ్య, ఆహార పంటల సమస్యలపై రైతు సంఘం పోరాటాలు చేస్తోందని చెప్పారు. సాగునీటి ప్రాజెక్టుల కోసం అనే ఉద్యమాలు చేసిందని, భూ సేకరణలో భూములు కోల్పోతున్న రైతాంగానికి న్యాయమైన పరిహారం కోసం పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. రైతు సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జూన్ 3న వేలాది మందితో రైతు ప్రదర్శన, బహిరంగ సభ, మూడు రోజులు పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి వచ్చిన 500 మంది రైతు ప్రతినిధులతో మహాసభ జరుగుతుందని చెప్పారు. రెండు నెలలపాటు రాష్ట్ర మహాసభల విజయవంతం కోసం గ్రామ గ్రామాన విస్తృత ప్రచార కార్యక్రమాలు, సదస్సులు, సెమినార్లు నిర్వహిస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర మహాసభలు విజయవంతానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి. రామకృష్ణ,సీఐటీయూ నాయకులు పంపన రవికుమార్, రైతు సంఘం నాయకులు తలారి జయరాజు, బైరెడ్డి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా నాగమల్లి దుర్గా ప్రసాద్ జన్మదిన వేడుకలు




**శ్రీకాళహస్తి, మార్చి 29, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : మునిరత్నం**

శ్రీకాళహస్తి పట్టణంలో మాజీ కౌన్సిలర్ మరియు మాజీ పట్టణ తెలుగుయువత అధ్యక్షుడు నాగమల్లి దుర్గా ప్రసాద్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని దుర్గా ప్రసాద్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, నాగమల్లి దుర్గా ప్రసాద్ పార్టీకి, పట్టణ అభివృద్ధికి చేసిన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఆయన ప్రజలతో సన్నిహితంగా మెలిగి, సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ మంచి పేరు సంపాదించారని తెలిపారు. అలాగే, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని, ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షుతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, యువజన ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని తమ అభినందనలు తెలిపారు. ఈ వేడుక ఆనందోత్సాహాల మధ్య స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగింది.

# ప్రతి విద్యార్థికి ఇంగ్లీష్ మీడియం విద్య అందాలి

**– విజయవాడ అసిస్టెంట్ జనరల్ ఇన్స్పెక్టర్ ట్రైనింగ్ ఎస్పీ మోకా సత్తిబాబు**

**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్**

చింతలపూడి మండలం అల్లిపల్లి గ్రామంలో జన జాగృతి సామజిక అవగాహనా సదస్సు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం చింతలపూడి సాయి స్ఫూర్తి హాస్పిటల్ వారిచే ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఉచిత పరీక్షలు చేసి, మందులు అందజేశారు. ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో పోటీ పడాలంటే ఇంగ్లీష్ భాషపై పట్టు చాలా అవసరమని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఇంగ్లీష్ మీడియం బోధనను మరింత బలోపేతం చేయాలని సూచించారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే ఇంగ్లీష్ నేర్చుకుంటే భవిష్యత్తులో మంచి అవకాశాలు పొందగలరని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లలకు కూడా నాణ్యమైన విద్య అందించాలని తెలిపారు. తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై శ్రద్ధ చూపాలని కోరారు. తమ పిల్లలు ఏమి అవ్వాలి, ఒక లక్ష్యం పెట్టుకొని చదివించాలని, పిల్లలకు దేనిలో ఆసక్తి ఉందో తెలుసుకోవాలని అన్నారు. మన తలరాతను, కుటుంబం పరిస్థితిలు మార్చుకొనే శక్తి ఒక్క చదువుకు మాత్రమే ఉందని అన్నారు.

పది రూపాయలు ఉంటే పుస్తకం కొనాలని, ఇంట్లో పుస్తకాలు ఉంటే ఆ ఇల్లు అభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్లోబల్ స్థాయిలో పోటీ పడాలంటే ఇంగ్లీష్ అనివార్యమని అన్నారు. తెలుగు బాషను గౌరవించుకోవాలని దానితో పాటు ఇంగ్లీష్ భాషపై పట్టు సాధించాలని అన్నారు. డా బి ఆర్ అంబేద్కర్ ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన మనకి కనపడాలి అంటే, పుస్తకాలు చదవాలని, ఆయన స్ఫూర్తితో ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నానని తెలిపారు. చిన్న వయస్సులోనే భాషపై పట్టు వస్తే భవిష్యత్తు బలంగా ఉంటుందని,విద్య ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఇంగ్లీష్‌తో పాటు మాతృభాషకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచడంలో ఇంగ్లీష్ కీలకంమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల చదువు ప్రతి ఒక్క విద్యార్థి కార్పొరేట్ స్కూళ్లతో పోటీగా ఉద్యోగాలు సాధించగలరని, ఆ సత్తా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అది నేను బలంగా నమ్ముతున్నానని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి లక్ష్యం పెట్టుకొని ఐఏఎస్ ఐపీఎస్,న్యాయమూర్తులు ఇలా ఉన్నత పదవులు సాధించడానికి లక్ష్యం పెట్టుకుని చదవాలని సూచించారు. చదువుకోకపోతే సమాజంలో మర్యాదలు ఉండవని తెలిపారు. ఏ పార్టీ జెండాలు పట్టుకోకుండా, చదువుకున్నవారికి ఏదో ఒక ఉద్యోగం సాధిస్తారని తెలిపారు. యువత అందరూ కులాలకు మతాలకు అతీతంగా ఆలోచించే మానవతవాదులుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అల్లిపల్లి ఫాదర్ మరియు జోజి రాయ్,బుచ్చిబాబు మానేపల్లి రాజారావు,కుచ్చులపాటి రవి, మహాలక్ష్ముడు, కిరణ్ అవినాష్, తిరుపతిరావు,మోహన్ రావు, యువత అల్లిపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఏలూరు టీడీపి జెండా ఆవిష్కరణ



గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

ఏలూరు జిల్లా పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవంలో ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బడేటి రాధాకృష్ణ (చంటి), ప్రధాన కార్యదర్శి జగ్గవరపు ముత్తారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగుదేశం లోనే సేవ చేసిన పలువురు సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# చింతలపూడి ఎమ్మెల్యే ఉదారస్వభావం

– వైద్య చికిత్స కోసం బాధితుని కి క్షణాలలో LOC జారీ



గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

జంగారెడ్డిగూడెంలో పార్టీ కార్యక్రమంలో పాల్గొనడానికి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ బయలుదేరి సరిగ్గా కారు ఎక్కే సమయంలో తన తల్లికి గుండె ఆపరేషన్ నిమిత్తం సహాయం కావాలని జంగారెడ్డిగూడెంకు చెందిన సత్యనారాయణ వచ్చారు.విషయం తెలుసుకుని చలించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్ తన ప్రయాణాన్ని ఆపుకొని అప్పటికప్పుడు బాధితుని వివరాలు సేకరించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎల్ఓసి ఇస్తానని చెప్పి తక్షణం లాజ సిద్ధం చేయాల్సిందిగా తన సిబ్బందిని ఆదేశించారు. లెటర్ సిద్ధం చేసే వరకు ఎమ్మెల్యే నిలబడేఉన్నారు. స్వయంగా లాజ ఇచ్చి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు.

# శ్రీకాళహస్తిలో ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



శ్రీకాళహస్తి, మార్చి 29, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : మునిరత్నం

తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తిలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే గౌరవనీయులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు 8వ వార్డులో ఈ కార్యక్రమం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జి. దశరథ ఆచారి, రాష్ట్ర వన్నెకుల క్షత్రియ డైరెక్టర్ మిన్నల రవి ఆధ్వర్యంలో, 8వ వార్డు ఇంచార్జ్ మరియు రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు ఎం.సుబ్బయ్య నాయకత్వంలో పార్టీ జెండాను ఘనంగా ఎగరవేశారు.ఈ సందర్భంగా జి. దశరథ ఆచారి మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీయేనని పేర్కొన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన ఈ పార్టీ ద్వారా ఎస్టీలు, బీసీలు, మైనార్టీలకు రాజకీయంగా గుర్తింపు లభించిందన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం, చేనేత వస్త్రాల పంపిణీ వంటి సంక్షేమ పథకాలు, అలాగే మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా మహిళా సాధికారతకు తెలుగుదేశం పార్టీ మార్గదర్శకంగా నిలిచిందని ఆయన తెలిపారు. మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే బి. గోపాలకృష్ణారెడ్డి సేవలను స్మరించుకుంటూ, ఆయన బాటలోనే ప్రస్తుతం ఎమ్మెల్యే బి. సుధీర్ రెడ్డి కూడా బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కే. సుజాత, చంద్రకళ, మనీకుమార్, శివారెడ్డి, వేదవతి, రాజేశ్వరమ్మ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఆశయ సాధనలో బొజ్జల కుటుంబం ముందంజ

– టీడీపీ యువ నాయకుడు కుట్టుముళ్ల చంద్ర

శ్రీకాళహస్తి, మార్చి 29, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : మునిరత్నం



శ్రీకాళహస్తి పట్టణంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ యువ నాయకుడు కుట్టుముళ్ల చంద్ర మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడాలని, ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలకు అండగా నిలవాలనే మహత్తర ఆశయంతో పార్టీని స్థాపించారని గుర్తు చేశారు. ఆ ఆశయాలే టీడీపీకి పునాది రాయిగా నిలిచాయని తెలిపారు. ఆ మహానేత ఆశయాలను పునికి పుచ్చుకొని, వాటిని 100 శాతం అమలు పరచడంలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బొజ్జల కుటుంబం కీలక పాత్ర పోషించిందన్నారు. గత 40 సంవత్సరాలుగా బొజ్జల కుటుంబం టీడీపీ పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేస్తూ, ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా కృషి చేస్తూ వచ్చిందని వివరించారు. మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఎన్టీఆర్ ఆశయాలను కార్యరూపంలో చూపించి, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచి ప్రజల్లో విశ్వాసం సంపాదించారని కొనియాడారు. ఆయన నాయకత్వంలో శ్రీకాళహస్తిలో టీడీపీ పార్టీ మరింత బలోపేతమై, ప్రజల మన్ననలు పొందిందన్నారు. అదే బాటలో ప్రస్తుతం యువ శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ముందుకు సాగుతూ, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూ, అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని పోతూ ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తూ పార్టీని మరింత బలంగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు.

# శ్రీకాళహస్తికి తమిళనాడు మాజీ సీఎం పన్నీర్ సెల్వంకు ఘన స్వాగతం



శ్రీకాళహస్తి, మార్చి 29, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : మునిరత్నం



ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తికి విచ్చేసిన తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి పన్నీర్ సెల్వం కి స్థానిక శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనం సౌకర్యకరంగా జరిగేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్వామి వారి దర్శనం చేసుకున్న పన్నీర్ సెల్వం గారికి వేద పండితులు చేత వేదాశీర్వచనం అందజేసి, తీర్థప్రసాదాలను సమర్పించారు. దీనితో పాటు శ్రీకాళహస్తి క్షేత్ర విశిష్టతను, ఆలయానికి ఉన్న చారిత్రక ప్రాముఖ్యతను మరియు ఇటీవలి కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఆయనకు వివరించారు. అనంతరం జరిగిన ఆత్మీయ సమావేశంలో ఉమ్మడి రాష్ట్రాల అభివృద్ధి, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై పరస్పరం చర్చించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

# శ్రీకాళహస్తి ఆలయానికి మాజీమంత్రి కొడాలి నాని

శ్రీకాళహస్తి, మార్చి 29, గాయత్రి వార్తలు : రిపోర్టర్: మునిరత్నం



శ్రీకాళహస్తీశ్వ స్వామి సమేత జ్ఞాన ప్రసూనాంబికాదేవి దర్శనార్థం మాజీ మంత్రి కొడాలి నాని కుటుంబ సమేతంగా విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆలయానికి చేరుకున్న కొడాలి నానికి పూలమాలలతో ఆత్మీయంగా ఆహ్వానించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఆలయ పాలక మండలి సభ్యులు బుల్లెట్ జయశ్యామ్, సాధనమున్న, అలాగే పార్టీ నాయకులు, కార్యకర్తలు సూరి, రాము, దినేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరు ఆర్టీసీ డిపో నుండి కొత్త బస్సు సర్వీసులను ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



గాయత్రి వార్తలు

కందుకూరు ఆర్టీసీ డిపో నుంచి వివిధ ప్రాంతాలకు కొత్తగా కేటాయించిన ఐదు బస్సు సర్వీసులను స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కందుకూరు నుండి గుంటూరుకు మూడు టుస్టార్ సర్వీసులను, కందుకూరు నుండి గుడ్లూరు, భీమవరం, ఉలవపాడు మీదుగా హైదరాబాద్ వరకు ఒక సర్వీసును, మరియు కందుకూరు నుండి విశాఖపట్నంకు మరో సర్వీసును ఆయన అందుబాటులోకి తీసుకువచ్చారు. అనంతరం ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరు ప్రాంత ప్రయాణికుల సౌకర్యాన్ని, అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ నూతన సర్వీసులను ప్రవేశపెట్టినట్లు వివరించారు. డిపో పరిధిలో ప్రస్తుతం నడుస్తున్న కాలం చెల్లిన పాత బస్సుల స్థానంలో కొత్త బస్సులను కేటాయించేలా త్వరలోనే సంబంధిత మంత్రితో మాట్లాడి చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే వివిధ గ్రామాలకు నడుస్తున్న బస్సు సర్వీసుల పనితీరుపై మరియు కొత్తగా అవసరమైన మార్గాలపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.

?ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో డీఎం ఆర్. శ్రీనివాసులు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, పట్టణ టీడీపీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు బెజవాడ ప్రసాద్, గోచిపాతల మోషే, కల్లూరి శైలజ, పువ్వాడి మౌనిక, ముచ్చు లక్ష్మీరాజ్యం, పార్వతి, చుండూరి శ్రీనివాసులు, మేడా మల్లికార్జున, గుమ్మా శివ, మచ్చా మనోహర్, అత్తింటి శివకృష్ణ, నల్లూరి సూర్యనారాయణ, భవనాసి వెంకటేశ్వర్లు, చుంచు వేణు శ్రావణ్, శివరామకృష్ణ, దారం విజయ్ పాల్గొన్నారు. వీరితో పాటు యూనియన్ నాయకులు నల్లూరి సుబ్బారావు, శివకృష్ణ, డివై కొండలు మరియు ఇతర ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

# ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఈఓ గిరిరాజు నరసింహబాబు



గాయత్రి వార్తలు

జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో ఆదివారం భక్తి శ్రద్ధల నడుమ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు స్వామివారి ప్రీతికరమైన రోజు కావడంతో ఉదయం నుంచే భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు స్వయంగా పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి సేవలో నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గోత్రనామాలతో ఆశీర్వదించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# డాక్టర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు నగదు అందజేసిన మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



గాయత్రి వార్తలు

కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు ని కనిగిరి అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు ఆదివారం శీలవారిపల్లి గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కనిగిరి పట్టణం లోని ఒంగోలు బస్టాండ్ లో నూతనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని తమ వంతు సహాయ సహకారాలు కావాలని కోరారు .ఈ సందర్భంగా కదిరి బాబురావు గారు అంబేద్కర్ విగ్రహానికి 1,01,116 రూపాయలు నగదు అందజేశారు.ఈ సందర్భంగా కదిరి బాబురావు కి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో కోటపాటి శేషయ్య, గోన ప్రతాప్,యం.యర్రయ్య,కత్తి తిరుపాలు,కె.దశరథ,ఆర్. కోటయ్య,షేక్ రసూల్, తదితరులు పాల్గొన్నారు.

**GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.